www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 254 | శుక్రవారం | 14- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ఎండాకాలం ప్రజల దాహార్తిని తీర్చండి



3

# మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం



తొలిఅడుగు, మేడారం : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. గురు వారం తాడ్వాయి మండలం లోని మినీ మేడారం సందర్భంగా వన దేవతలకు మొక్కులు చెల్లించిన మంత్రి సీతక్క. అనంతరం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాత రకు అన్ని ఏర్పాటు చేసిందని భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా డ్రింకింగ్ వాటర్ క్యూ లైన్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని ఎప్పటి కప్పుడు అధికారులు జాతర పై దృష్టి పెట్టి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారని ఈ మినీ మేడారం జాతరకు ఇప్పటికే సుమారు 6 లక్షల మంది భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించారు. ఇంకా రెండు రోజుల పాటు సాగే తెలంగాణ కుంభ మేళ మినీ మేడారం జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా బస్

2



- ☐ భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ☐ వచ్చే మహా జాతరకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం
- ☐ రాష్ట్ర ప్రజలకు,ప్రజా ప్రభుత్వానికి వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ దీవెనలు ఉండాలి
- ☐ మినీ మేడారం సందర్భంగా వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క


## ఫోన్ ఛార్జింగ్ చేస్తే.. గంటకు రూ.1000



తొలిఅడుగు డెస్క్ : ప్రయాగ్‌రాజ్‌లో కన్నులపండువగా జరుగుతున్న మహాకుంభమేళా దేశవిదేశాల నుంచి భక్తులతో కిక్కిరిసిపోతోంది. నిలబడటానికే జాగా లేనంతగా జనసమూహాలు త్రివేణి సంగమ చుట్టుపట్ల కనబడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ ఫోన్ ప్రతి ఒక్కరికీ అవసరమే. ఈ సందర్భంగా చాలా చోట్ల

2

## సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు



☐ ఈ బిల్లు.. పన్ను నిబంధనలను క్రమబద్ధీకరిస్తోంది.

తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను బిల్లును గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు.. పన్ను నిబంధనలను క్రమబద్ధీకరిస్తోంది. అలాగే అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక విధానాలకు అనుగుణంగా కొత్త నిబంధనలు ప్రవేశపెట్టవచ్చు. పన్నుల వ్యవస్థను ఆధునీకరించడంతోపాటు సరళీకృతం చేయడానికి ప్రభుత్వం విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ఈ బిల్లును తీసుకువచ్చింది. ఇక ఈ కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం1961 స్థానంలో తీసుకు వస్తున్నారు. ఈ ఆదాయపు పన్ను బిల్లు 2025లో 536 సెక్షన్లు ఉంటాయి.

2

## వైసీపీ నేత వల్లభనేని వంశీపై మరో రెండు కేసులకు రంగం సిద్ధం

### వల్లభనేని వంశీ అరెస్టు



తొలిఅడుగు, అమరావతి : గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసులు ఇవాళ (గురువారం) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ సహా మొత్తం 88 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. టీడీపీ కార్యాలయంలో

2

## సరికొత్త నినాదం ఎంచుకున్న బజరంగ్ దళ్



తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రేమికుల రోజు ఫిబ్రవరి 14 అనగానే ప్రేమికులు బయట, పార్కుల్లో తిరగాలంటే భయపడతారు. ఎందుకంటే బజరంగ్ దళ్ కార్యకర్తలు కనిపించిన యువ జంటలకు పెళ్లి

2

## అరెస్ట్‌పై వల్లభనేని వంశీ భార్య రియాక్షన్




తొలిఅడుగు, విజయవాడ : వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్‌పై ఆయన భార్య పంకజశ్రీ స్పందించారు. మీడియాతో మాట్లాడిన ఆమె.. ఎఫ్ఐఆర్

2

## సరిహద్దుల్లో మరోసారి రెచ్చిపోయిన పాక్ సైన్యం

వారంలోనే పలుమార్లు దాడి..



తొలిఅడుగు, న్యూఢిల్లీ : నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వద్ద పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణను

2

## వైమానిక రంగానికి ప్రోత్సాహం

- ఆక్రమణకు గురవుతున్న ఆర్ అండ్ బి ఆస్తుల సంరక్షణకు చర్యలు చేపట్టండి
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రహదారుల నిర్మాణం చేపట్టండి
- నిధుల కొరత లేదు.. పనులు పూర్తవుతున్న కొద్ది కేటాయింపులు చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సంవత్సరం పలు అంశాలు చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు డి పి ఆర్, డిజైన్లు వంటి పనులు వేగవంతం చేయండి, నిధుల కొరత లేదని వారు తెలిపారు. ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించండి, పెద్ద సంఖ్యలో ఉన్న విలువైన ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. నాబీ (హైబ్రిడ్ యాన్యూటీ హెడ్) రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. వివిధ పనులపై ప్రతిరోజు వేలాదిమంది జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ కు వివిధ

2

## హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి

### సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

తొలిఅడుగు, హైదరాబాద్ : మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక

2



# ఫోన్ ఛార్జింగ్ చేస్తే.. గంటకు రూ.1000

**మొదటిపేజీ తరువాయి**

ఫోన్ ఛార్జింగ్ కోసం అనేక ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. అయినప్పటికీ ఓ వ్యక్తి ఇక్కడికి వచ్చిన వారి ఫోన్లు ఛార్జింగ్ చేస్తూ నెలకు రూ.1000లు సంపాదిస్తున్నా అంటూ వీడియో తీసి ఇన్ స్టాలో పోస్ట్ చేయడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. అసలు ఇదెలా సాధ్యమని నెటిజన్లు విస్తుపోతున్నారు.

ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమానికి చిత్రవిచిత్రమైన ప్రజలు, సాధువులు వస్తున్నారు. అందుకే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మొదలైన రోజు నుంచి ప్రత్యేకంగా కనిపించిన ప్రతి విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక్కడ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు వచ్చిన ప్రతి వారి పంట పండినట్లే అని భావించాలి. భక్తులకు బొట్టు పెట్టడం, ఛార్జింగ్, పూసల దండలు ఇలా వివిధ వ్యాపారాలు చేస్తూ పుష్కలంగా డబ్బు సంపాదిస్తున్నారు. ఆ సంఘటనలకు సంబంధించిన అనేక వీడియోలు ఈ మధ్య కాలంలో విపరీతంగా ట్రెండ్ అయ్యాయి.

– ఫోన్ ఛార్జ్ చేస్తే గంటకు రూ.1000..

ఇటీవల కుంభమేళాకు చెందిన వీడియో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఇందులో ఒక వ్యక్తి కుంభమేళాలో ఫోన్లు ఛార్జ్ చేయడం ద్వారా గంటకు రూ. 1,000 సంపాదిస్తున్నట్లు చూపించారు. పోస్ట్ చేసిన కొన్ని రోజుల్లోనే ఈ వీడియోకి మిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయి. వీడియో తీస్తున్న వ్యక్తి వారి చూపిస్తూ, ‘ఈ అబ్బాయి మహా కుంభ్‌లో గంటకు 1000 రూపాయలు సంపాదిస్తున్నాడు. అదీ ఎటువంటి ఖర్చు లేకుండా. అతడు ఇక్కడ గంటకు 20 ఫోన్‌లను ఒకేసారి ఛార్జ్ చేసి వారి నుంచి రూ.50 రూపాయలు వసూలు చేస్తాడు. విద్యుత్ ఖర్చుకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే గంటకు కనీసం రూ.1000 రూపాయలు సంపాదిస్తున్నాడు.’ అని చెప్తాడు.

# సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు

**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం –1961లోని 298 సెక్షన్ల కంటే ఇవి అధికం. అయితే ప్రస్తుత చట్టంలో 14 షెడ్యూల్స్‌ను కలిగి ఉంది. ఇవి కొత్త బిల్లులో 16కి పెరగనుంది. అలాగే ప్రతిపాదిత చట్టంలో మునుపటి సంవత్సరం పదాన్ని పన్ను సంవత్సరంగా పరిగణిస్తారు. అలాగే అసెస్‌మెంట్ ఇయర్ అనే భావన కూడా తొలగించబడింది.

2024 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను చట్టం మారుస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో 1961 నాటి ఆదాయపు పన్ను చట్టాన్ని సమీక్షాస్తామని చెప్పారు. అయితే జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైనాయి. అవి ఫిబ్రవరి 13వ తేదీతో ముగిశాయి. అంటే నేటితో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ఇక రెండో విడత బడ్జెట సమావేశాలు..మార్చి 10న ప్రారంభమై.. ఏప్రిల్ 4వ తేదీ వరకు కొనసాగనున్న సంగతి

# అరెస్ట్‌పై వల్లభనేని వంశీ భార్య రియాక్షన్

**మొదటిపేజీ తరువాయి**

కాపీని ఇంకా తమకు ఇవ్వలేదని చెప్పాపరు. వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో కూడా తమకు తెలియదని చెప్పారామె. వివరాలు అడిగినా పోలీసులు చెప్పడం లేదని ఆరోపించారు. అరెస్ట్ చేసి చాలా సమయం అవుతున్నప్పటికీ.. ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు. పోలీసులు.. వంశీని అక్రమ అరెస్ట్ చేశారని ఆయన భార్య మండిపడ్డారు. ఎఫ్ఐఆర్ లేకపోతే లీగర్‌గా వెళ్లడానికి తమకు అవకాశం ఉండదని.. అందుకే పోలీసులు తమకు ఎఫ్ఐఆర్ ఇవ్వడం లేదని పంకజశ్రీ ఆరోపించారు. వంశీతో అరగంటపాటు మాట్లాడారు పంకజశ్రీ.

# హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయి

**మొదటిపేజీ తరువాయి**

మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉంద ని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని ఇవాళ (గురువారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరా బాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వా మ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసె స్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# వైసీపీ నేత వల్లభనేని వంశీపై మరో రెండు కేసులకు రంగం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

పనిచేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అయితే రెండ్రోజుల క్రితం హఠాత్తుగా సత్యవర్ధన్ కేసును వెనక్కి తీసుకున్నారు. అయితే వంశీ, అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరింపులు దిగారని టీడీపీ శ్రేణులు ఆరోపించారు. అందుకే అతను కేసు వెనక్కి తీసుకున్నారని పోలీసులకు చెప్పారు. ఈ మేరకు సత్యవర్ధన్‌ను పోలీసులు విచారించగా నిజమేనని తేలింది. దీంతో హైదరాబాద్‌లో ఉన్న వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. అయితే వల్లభనేని వంశీపై మరో రెండు కేసులు నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. గన్నవరం నియోజకవర్గంలో 2019 ఎన్నికల సందర్భంగా నకిలీ పట్టాల పంపిణీ సహా వైసీపీ హయాంలో మట్టి కుంభకోణంపైనా వంశీపై కేసులు నమోదు అయ్యేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. నకిలీ పట్టాల కేసులో వంశీ పాత్ర లేదని పోలీసులు గతంలో తేల్చారు. అయితే అప్పట్లో విచారణ సరిగ్గా జరగలేదంటూ ప్రస్తుతం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు కేసులు రీఓపెన్ చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కేసులు పునఃవిచారణకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మట్టి అక్రమ తవ్వకాలపై కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులపై విచారణ చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రూ.210 కోట్ల మేర అక్రమ తవ్వకాలు జరిగాయని తేల్చింది. రాయల్టీ, సీనరేజ్ చెల్లించకుండానే తవ్వకాలు జరిపారని, అక్రమ తవ్వకాలతోపాటు విధించిన జరిమానా మొత్తం కలిపి ఆ విలువ రూ.210 కోట్లకు చేరిందని అధికారులు నివేదిక రూపొందించారు. అయితే విజిలెన్స్ ఫైల్ ఏపీ ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఫైల్‌ను కూడా ఎన్డీయే ప్రభుత్వం త్వరలో బయటకు తీసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కేసు విచారణను ఏసీబీ లేదా సీఐడీ అప్పగించాలని ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకవేళ వంశీకి కిడ్నాప్ కేసులో బెయిల్ వస్తే వెంటనే ఈ కేసులు బయటకు వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# సరికొత్త నినాదం ఎంచుకున్న బజరంగ్ దళ్

**మొదటిపేజీ తరువాయి**

చేయిస్తారని భయం..! పార్కులు రోడ్ల వెంట జంటలు కనిపిస్తే తాళి కట్టాలని బలవంతం చేస్తారన్న భయాందోళన యువత బయటకు రావాలంటేనే భయపడుతుంటారు. అయితే తామేమి పెళ్లిళ్లు చేసే కార్యక్రమాలు పెట్టుకోలేదని ఫిబ్రవరి 14 అంటే పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్ గా కార్యక్రమాన్ని నిర్వహించడమే తమ లక్ష్యమని బజరంగ్ దళ్ నేతలు స్పష్టం చేశారు. ప్రేమికుల రోజున బ్యాన్ వాలెంటెన్స్ డే – ప్రమోట్ వీర జవాన్ దివస్ అంటూ నినాదాన్ని వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నేతలు ఇస్తున్నారు. తాము నిజమైన ప్రేమకు వ్యతిరేకులం కాదని, కానీ ప్రేమికుల రోజు పేరుతో వికృత చేష్టలు చేసే విష సంస్కృతికి మాత్రమే వ్యతిరేకమని బజరంగ్ దళ్ కన్వీనర్ శివరాములు అన్నారు. పార్కుల్లో పబ్బుల్లో ఏదైనా క్లబ్బుల్లో ఇతర ప్రైవేటు వాలెంటైన్స్ డే కార్యక్రమాలు పెడితే తప్పకుండా అడ్డుకుంటామని బజరంగ్ దళ్ నేతలు హెచ్చరించారు. యువతీ యువకులంతా అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్‌లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. దేశ రక్షణలో రాజీలేని పోరాటం చేస్తూ.. వీరమరణం పొందిన అమరులను స్మరించే దినంగా ఫిబ్రవరి 14న నిర్వహించుకోవాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సంయుక్తంగా యువతకు విజ్ఞప్తి చేసింది. ప్రేమ ముసుగులో విశృంఖల చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్ళు తెరిచి, బుద్ధితో వ్యవహరించాలని అన్నారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన కాశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా దగ్గర వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరేలా క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తూ, ఫిబ్రవరి 14న అమరవీరుల సంస్మరణంగా నిర్వహించుకోవాలని కోరారు. భరతమాత సేవలో తరిద్దాం అంటూ పిలుపునిచ్చారు.

# సరిహద్దుల్లో మరోసారి రెచ్చిపోయిన పాక్ సైన్యం

**మొదటిపేజీ తరువాయి**

ఉల్లంఘించింది. పాకిస్తాన్ సైన్యం వరసగా అనేక రౌండ్లు కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. భారత బలగాలు కూడా అందుకు ధీటుగా బదులిచ్చాయి. మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో దాయాది సైన్యం నుంచి కాల్పులు ఆగిపోయాయి. శత్రుసైన్యం తోకముడుచుకుని పారిపోయింది. ఫిబ్రవరి 25, 2021న భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరించినప్పటి నుంచి సరిహద్దుల్లో దాడులు తగ్గాయి. ఈ సంవత్సరంలో దాయాది సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించడం ఇదే తొలిసారి. ఈ ఘటన తర్వాత సరిహద్దుల్లో నియంత్రణ రేఖ వద్ద ఉద్రిక్తత పెరిగింది. భారత సైన్యం కూడా నిఘాను కఠినతరం చేసింది. శత్రు సైన్యానికి తగిన బుద్ధి చెప్పేందుకు వీలుగా సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను సైన్యం బలోపేతం చేస్తోంది.

– పాక్ సేనకు భారీ ప్రాణ నష్టం..

భారత సైనికులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉగ్రవాదులు ముళ్ల తీగల కంచె దగ్గర ఐఈడీని అమర్చారని వర్గాలు తెలిపాయి. పూంచ్ సెక్టార్‌లోని ఎల్‌ఓసీ వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఒక సైనికుడు గాయపడ్డాడని వర్గాలు తెలిపాయి. తాజాగా పాక్ బలగాలకు దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం బదులిచ్చి దాయాది సైన్యానికి భారీ నష్టం కలిగించి చెమటలు పట్టించింది. అంతేకాదు.. శత్రుసైన్యం వైపు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోనట్లు వార్తలు వస్తున్నాయి. గత వారం రోజుల్లో పాకిస్తాన్ వైపు నుంచి ఇలాంటి సంఘటనలు చాలా వెలుగులోకి వచ్చాయి. ఫిబ్రవరి 8న, రాజౌరిలో ఎల్‌ఓసీ వద్ద గస్తీ తిరుగుతున్న సైనికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపగా భారత సైనికులు తగిన బుద్ధి చెప్పారు. ఇంకా రాజౌరిలోని నౌషెరా సెక్టార్‌లో స్నిపర్ కాల్పులు జరపడంతో ఒక ఆర్మీ సైనికుడు గాయపడ్డాడు. బుధవారం ఫిబ్రవరి 12న జమ్మూలోని అఖ్నూర్ ఎల్‌ఓసీ సమీపంలో ఉగ్రవాదులు ఐఈడీని అమర్చి పేల్చారు. ఈ దాడిలో ఒక భారత కెప్టెన్ సహా ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. ఒక పక్క పాకీ ఆర్మీ వరస దాడులు చేస్తుంటే.. మరో పక్క ఉగ్రవాదులు చొరబాటు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాకిస్థన్ కుట్రలను నిలువరించేందుకు భారతసైనికులు నిఘా కఠినతరం చేశారు.

# మినీ మేడారం జాతరకు పోటెత్తిన భక్త జనం



**మొదటిపేజీ తరువాయి**



సౌకర్యం కల్పించడం మరుగుదొడ్ల నిర్మాణం జంపన్న వాగు ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశామని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు పూజారులు,అధికారులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు

# వైమానిక రంగానికి ప్రోత్సాహం

**మొదటిపేజీ తరువాయి**

పనుల కోసం వస్తుంటారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చాం, గత పది సంవత్సరాలు పాలించిన వారు ఈ సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చట్టం నిధుల మేరకు స్థానికంగా పనులు చేపడుతున్న విషయాన్ని ఆ ప్రాంత నేతలు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్ అండ్ బి శాఖ అధికారులపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్ బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్,డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్,సెక్రటరీ దాసరి హరిచందన, ఆర్థిక శాఖ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 13 : బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిత్రా వీరస్వామి , కార్యదర్శి గుర్రాల సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ... ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడకగా ఉంది, గత ప్రభుత్వం 2014లో సామాగ్రా కులగణలో బీసీలు 51 శాతం ఉంటే ఇప్పుడు చేపట్టిన కులగణలో బీసీలు 46.25% ఉన్నారు, బీసీలను తగ్గించి చూపించారు బీసీలు 76 ఏళ్ల నుండి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా రాజ్యాధికారంగా అన్ని రంగాల్లో వెనుకబడ్డారు, ఎన్నికల మేనిఫెస్టోలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, బీసీలకు రిజర్వేషన్ 42 శాతం చట్టబద్ధత కల్పించాలి, సర్వేలో ఎవరైతే పాల్గొనాలేదో వాళ్ల గడపగడపకు వెళ్లి వివరాలు సేకరించాలి మళ్లీ రీ సర్వే చేయాలి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం తరపున డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా పట్టణ అధ్యక్షులు మారబోయిన శ్రీనివాస్ యాదవ్, కెమిడి సత్యనారాయణ, మహేష్, ఔనేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణ బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఇంటి స్థలాల ప్లాట్లు కోల్పోతున్న వారికి 15 వేల రూపాయలు గజానికి కంటికి ఇవ్వాలి.

**– జనగామ జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆలూరి రమేష్ డిమాండ్**



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 13 : జనగామ పట్టణం నుండి పసరమడ్ల స్టేజి వరకు నిర్మాణం జరుగుతున్న ఎన్ హెచ్ బైపాస్ రోడ్లలో ప్లాట్లు కోల్పోతున్న వారికి గజానికి ఒక్కంటికి15 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించే విధంగా జిల్లా కలెక్టర్ జనగామ ఆర్డీవో గారు చొరవ తీసుకోవాలని జనగామ జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆలూరి రమేష్ కార్యదర్శి పులిగిల్ల చంద్రయ్య డిమాండ్ చేశారు.బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని వారు సందర్శించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ పట్టణ శివారులో పట్టణాన్ని ఆనుకొని ఇంటి స్థలం ప్లాటు కొనుక్కుంటే భవిష్యత్తుకు పిల్లలకు అలాగే ఆర్థికపరమైన ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు దాన్ని అమ్ముకునీ అయిన బ్రతకొచ్చు అనే ముందు చూపుతోటి అనేకమంది రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు గుమస్తాలు వందలాదిమంది ఒక్కొక్క రూపాయి కూడా పెట్టుకుని ప్లాట్లు కొనుక్కున్నారని వారి ప్లాట్ లలో బైపాస్ రోడ్డు నిర్మాణం కావడం వల్ల వారంతా దిక్కులేకుండా రోడ్ల పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు రావడం జనగామ పట్టణానికి ఆరోడ్డు మీద ప్రయాణం చేసే వాహనదారులకు మంచి సౌకర్యంగా ఉండొచ్చు కానీ ఆరోడ్డు నిర్మాణంలో వందలాదిమంది పేద మధ్య తరగతి వారు భూములు కోల్పోతున్నారు. గజానికొక్కంటికి న్యాయంగా 15000 పలుకుతుంది ఆ విధంగా వారికి నష్టపరిహారం ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ జనగామ ఆర్డీవో చర్యలు చేపట్టాలని ప్లాటు లబ్ధిదారులను కూర్చోబెట్టి వారితో మాట్లాడాలని వారికి న్యాయమైన నష్టపరిహారం ఇచ్చినాంకనే రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో ప్లాట్లు కోల్పోతున్న బాధిత ప్లాటు ఓనర్ల కమిటీ అధ్యక్షులు బూడిది గోపి కార్యదర్శి వేమునూరు రాజేంద్రప్రసాద్ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు దీగోజు నరసింహ చారి జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం నాయకులు జంగ మైసయ్య అంబటి నగేష్ గుగులోతు శ్రీనివాస్ అజిత ప్లాట్ ఓనర్స్ ఉప్పరి విజయ్ కుమార్ కాగితాల జానయ్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం ప్రజల దాహార్తిని తీర్చండి



తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 13 : ఇంకా చాలా గ్రామాలలో మిషన్ భగీరథ నల్లాలు పైప్ లైన్లు లేవు ఇంకా కొన్ని తండాలలో చేతిపంపు బోరింగ్ నీళ్లతోనే దాహార్తిని తీర్చుకుంటున్న ప్రజలు ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం చేతిపంపు బోరింగ్ లను నిరుపయోగంగా ఉన్న బోరింగ్ లను గుర్తించి రిపేర్ చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరుకుంటున్నాం. ఎండాకాలం వచ్చిందంటే నీళ్లు లేవు...కరవు వచ్చేస్తోంది.... పేద ప్రజలకి తండావాసులకి కష్టాలు వస్తాయి ఎలా...? తాగు నీరు ఎలా...? అని ప్రభుత్వాలు ఎండకాలం రాగానే...ఇలాంటి జపాలే చేస్తుంటాయి. కానీ, ఉన్న నీరును మాత్రం గాలికొదిలేస్తున్నారు. ఒకవైపు వాతావరణ మార్పులతో వర్షాలు కురవక...కొన్ని ప్రాంతాల్లో కరవు తాండవిస్తుంది. మరోవైపు నిండుకుండల్లాంటి చెరువు కుంటలు నదులు...నిర్వహణ లోపం కారణంగా ఖాళీ అవుతున్నాయి. అందుకు ఉదాహరణే... భారీ వర్షాలకు ప్రాజెక్టు గేట్ కొట్టుకుపోయి లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా దిగువకు పోతుంది. ఐతే, ఇది కొత్తేమీ కాదు. తెలుగు రాష్ట్రాల్లోని చాలా ప్రాజెక్టుల్లో... డ్యాంల గేట్లు కొట్టుకుపోయిన ఘటనలు...గత కొన్నేళ్లల్లో మనం అనేకం చూశాం. మరి, ఈ సమస్యకు పరిష్కారమే లేదా...? గేట్లు కొట్టుకుపోయి విలువైన నీరు వృథా అయితే ఎలా..? నిర్వహణ లోపమే కారణమా...? నిధులతో కొత్త ప్రాజెక్టులు కట్టాలా...ఉన్న ప్రాజెక్టులను కాపాడుకోవలా..? కొత్త ప్రాజెక్టులు ఏమో కానీ ఉన్న నీరుని వృధా చేయకుండా గ్రామాలలో మున్సిపాలిటీలలో స్లమ్ ఏరియాలలో మంచినీటి ట్యాంకర్లతో నీటిని సరపర చేయాలని కోరుతున్నాం అదేవిధంగా మురికి నీళ్ళు కుంటలలో చెరువులలో కలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కోరుకుంటున్నాం

# ఉత్తమంగా రాణించడం పట్ల హర్షం




తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 13 : 12/02/2025 రోజున హైదరాబాద్లో నిర్వహించిన స్టేట్ ఎలైట్ ఉమెన్ బాక్సింగ్ ఛాంపియన్షిప్లో జనగామ కు చెందిన సిహెచ్ అనూష 48 నుండి 51 కేజీ ల కేటగిరిలో, బానోతు రుద్ర 60 నుండి 65 కేటగిరిలో ఇద్దరు సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది.

గౌరవ అధ్యక్షులు చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అనూష రుద్ర ఇప్పటికీ చాలా మెడల్స్ సాధించారు ఇద్దరూ వరల్డ్ రికార్డు చేశారు జనగామకి మంచి పేరుని తీసుకొస్తున్నారు. ఇలాంటి అమ్మాయిలకి ఎప్పటికీ స్పోర్ట్స్ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని, వాళ్ళ తల్లిదండ్రులకి ప్రత్యేకంగా ధన్యవాదాలు. భవిష్యత్తు తరాల్లో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని దీవిస్తున్నాను, శుభాకాంక్షలు తెలియజేశారు. బాక్సింగ్ గ్రాండ్ మాస్టర్ నమిండ్ల రమేష్ సార్ మాట్లాడుతూ ... జనగామ కోచ్ అబ్బాస్, ఇద్దరు శిష్యురాళ్లు సిల్వర్ మెడల్స్ సాధించినందుకు కంగ్రాట్యులేషన్, మరి ఎన్నో మెడల్స్ సాధించాలని ఆశిస్తున్నాను. కోచ్ అబ్బాస్ మాట్లాడుతూ నాకు ప్రతీసారి స్పోర్ట్స్ లో సపోర్ట్ చేస్తున్న పెద్దలకి నా మిత్రులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# చిన్నకోడూర్ మండల కేంద్రంలో కెసిఆర్పుట్టిన సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం




తొలి అడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 13 : చిన్నకోడూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదిన సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు గురువారం చిన్నకోడూరు మండల కేంద్రంలో వాలీబాల్ కేసీఆర్ టోర్నమెంట్లు ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ గారు , మండల మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి

వారు మాట్లాడుతూ ఈరోజు నుంచి ప్రారంభమైన వాలీబాల్ టోర్నమెంటు ఈనెల 17 వరకు కొనసాగుతుందని మండలం నుంచి ఆసక్తిగల క్రీడాకారులు అందరు కూడా ఈ యొక్క టోర్నమెంట్లో పాల్గొంటున్నారని అన్నారు.



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ గారు , మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్ చంద, మండల మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్, పీఏసీఏస్ చైర్మన్లు , కనకరాజు, పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్ , కుంటైయ్య,గణేష్,ఎల్లయ్య, రవి, రాజిరెడ్డి,గుండెల్లి వేణు,గుజ్జ రాజు,దేవేందర్ రెడ్డి, తడ్కమడ్ల శ్రీకాంత్,సాయి,ఆనంద్,గణేష్,మిట్టపల్లి సుధాకర్,పలువురు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు

- కాసాల గ్రామ శివారులో కబ్జాదారుల జాతర
- హత్నూర మండల రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి
- విచ్చలవిడిగా అక్రమ దారుల ఆగడాలకు అడ్డే లేదు
- పేరుకే పేదలు ప్రభుత్వం భూమిలో ఏసీ రూములు ఫామ్ హౌస్ లు
- ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ గోడలు బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు






తొలిఅడుగు, హత్నూర, ఫిబ్రవరి 13 : హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో 336లో ఉన్న అసైన్డ్ భూమిని కొన్న అమ్మిన అమ్మిన వారిపై చట్ట రిత్యా నేరం కేసులు నమోదు చేస్తామని గతంలో హత్నూర మండల తాసిల్దార్ తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇచ్చిన భూమిని పంట పండించుకోవడానికి మాత్రమే అన్నారు నూతన భూ చట్టాన్ని ఆసరాగా ప్రాబ్బపాలతో మళ్లీ నూతన పట్టా పాస్ పుస్తకాలతో రికార్డులోకి వచ్చినట్లు తెలుస్తుంది స్థానిక రెవెన్యూ అధికారులు నేతలు సహాయంతో చక్రం తిప్పి తప్పుడు పతలతో తిరిగి రికార్డులోకి వస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి భూమిని ఒక వ్యక్తి నోటరీ చేసుకొని అసైన్డ్ ల్యాండ్ అగ్రిమెంట్ చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొంతకాలం నుండి భూములకు రెక్కలొచ్చిన విషయం ప్రజలందరికీ తెలిసిన విషయమే ప్రభుత్వం భూమి ఖాళీగా కనిపించిందా ఇక అంతే సంగతులు పక్కా రికార్డులు మరో పక్క పేదల భూములు కబ్జా కోరులో ముంచేస్తున్నారు కోట్లకు విలువ చేసే భూములను ఏదేచ్ఛంగా కబ్జాకు గురి చేస్తున్నారు కొంతమంది దళారులు ఇప్పుడే అదే పరిస్థితి నెల కొన్ని కాసాల గ్రామం శివారిలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ప్రభుత్వం అధికారుల అండ దండలతో రాజకీయ నాయకుల ప్రమేయంతో యదేచ్ఛంగా కబ్జా చేసి రుణములు నిర్మించి బిల్డింగ్స్ మరియు కాసాలా గ్రామపంచాయతీ పర్మిషన్లు లేకుండా చేస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసైన్మెంట్ పేరుతో కబ్జా చేయగా మరి కొంత మంది డూప్లికేట్ డాక్యుమెంట్ సృష్టించి ప్రభుత్వం భూముల్లో పోగా వేశారు. దీనికి ప్రధాన సూతదారులు రెవెన్యూ ఆఫీసర్లు కారణం అంటున్న బహిరంగ ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వం భూమి సర్వే చేసి దాని చుట్టూ ఫెన్సింగ్ వేయడంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అంటూ కాసాల గ్రామ ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మార్వో రెవెన్యూ సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను ప్రభుత్వ భూమిని చర్చించి ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఫామ్ హౌస్ ప్రహరీ ఫెన్సింగ్ తొలగించివేయాలని అంటున్నారు. నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు చేపట్టి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని అంటూ కాసాల గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## చిలుకూరి బాలాజీ టెంపుల్ రంగరాజన్ కలిసిన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు

- పూజారిపై దాడిని ఖండించిన : ఉప్పల నరసింహా




తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 13: చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన పూజారి శ్రీ రంగరాజన్ గారిని చిలుకూరి దేవాలయప్రాంగణం లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు.. రంగరాజన్ గారి పై రామ రాజ్యం పేరు తో విచక్షణ లేకుండా ప్రవర్తించి,భౌతిక దాడి చేసిన రాఘవరెడ్డిమరియు అతని టీమ్ సభ్యుల ప్రవర్తన ను %బాజ్రాా% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా తీవ్రంగా ఖండిస్తూ, విచారం వ్యక్తం చెయ్యడం జరిగింది.మునివాహన సేవలాంటి కార్యక్రమం (ఒక దళితుణ్ణి బుజాలపైన మోస్తూ ఆలయ ప్రవేశం చేపించడం )చేసి, సమాజం లో అసమానతలు రూపుమాపెందుకు కృషి చేస్తున్న ఒక గొప్ప వ్యక్తి పైన దాడి జరగడం విచారకరమని,దాడి చేసిన వారి వెనుక ఎంత బలమైన వ్యక్తులు ఉన్న కూడా వారిని చట్టప్రకారం కఠినం గా శిక్షించాలని %బాజ్రాా% డిమాండ్ చేస్తుంది..ఇటీవంటి దాడులు ప్రజాస్వామ్యవాదులు, అందరు ఖండించాలని వారు కోరారు.వారిని కలిసిన వారిలో మ్యాతరీ బలరాం గారు, దేవేంద్ర అప్ప గారు, కీర్తి శేషు లు కర్నె శ్రీశైలం సతీమణి సుమలత గారు %జదీ% వెంకటేష్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పెట్టుబడిదారులకు అనుకూలం.

- పాలడుగు భాస్కర్ సి ఐ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




తొలిఅడుగు, జనగామ, ఫిబ్రవరి 13 : కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా బడ్జెట్ ఉందని, ఈ బడ్జెట్ ను వెంటనే సవరించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సి ఐ టి యు జిల్లా కార్యాలయంలో భవన్ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి ప్రకాష్ అధ్యక్షతన జనగామ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిదిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి సి డబ్ల్యు డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించి అనతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ రూ.50 లక్షల కోట్ల రూపాయలలో దేశ సంపద సృష్టికర్తలైన 58 కోట్ల మంది కార్మికులకు కేవలం రూ.3,600 కోట్లు మాత్రమే కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ఒక్కో కార్మికునికి రూ. 109 వస్తాయనీ, దాంతో కార్మికులను ఏం ఉద్ధరిస్తారు? అని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాల్లో కోత పెట్టడం దుర్మార్గ చర్య అన్నారు. పన్నులు పెంచి ఆదాయాలు సమాకూర్చుకోవడం ఏంటని నిలదీశారు. ఇన్సూరెన్స్ రంగమైన ఎల్ఐసీలోకి ఎఫ్ఐలను వంద శాతం ఆహ్వానించడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి 47 వేల కోట్ల రూపాయలను సమకూర్చుకోవాలనే కేంద్రం నిర్ణయం దుర్మార్గమని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజనం, ఆశా, తదితర స్కీమ్లకు బడ్జెట్ పెంచకుండా ఏం ఉద్ధరిస్తారని నిలదీశారు. ‘జీడీపీలో అత్యధిక వాటా అసంఘటిత రంగం కార్మికుల నుంచేవస్తున్నదనీ, జీడీపీని పెంచే వారికి సామాజిక భద్రత గురించి పట్టదా? అని ప్రశ్నించారు. కార్మిక రంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే నిధులు కేటాయిస్తామని కేంద్రం బెదిరించడం దుర్మార్గమన్నారు. సీఐటీయూ దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతుందని చెప్పారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడతూ ప్రధాని ఆవాసయోజన పథకం కింద పేదలందరికీ ఇండ్లు కట్టిస్తానని చెప్పావుగదా మోడీ..మరి ఈ బడ్జెట్లో గృహనిర్మాణ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించావ్? అని ప్రశ్నించారు. ప్రజలంతా ఇండ్లు లేకుండా ఇబ్బందులు పడుతుంటే రూ.467 కోట్లతో ప్రధాని మోడీకి ఇల్లు అవసరమా? రూ.15 వేల కోట్లతో అంబానీ ఇల్లు, వెయ్యి కోట్లతో అదానీ ఇల్లు ఉన్నాయిగదా? వారికి రాయితీలు, సబ్సిడీలు ఎందుకు? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రోజుకు రూ.178 ఇస్తే కార్మికులకు సరిపోతుందంట? ఇదెలా సాధ్యం? నిత్యావసరాలు భగ్గుమంటున్న ఈ కాలంలో నెలకు రూ.5340తో బతకడం ఎలా సాధ్యం? అంత వేతనం చాలంటున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలు ఆ డబ్బులతో బతికి చూపిస్తారా? అంటూ సవాల్ విసిరారు. ఓవైపు మధ్యతరగతికి పన్ను పరిమితి పెంచామంటూనే మరోవైపు జీఎస్టీల పేరుతో బాదుతున్న తీరును గణాంకాలతో వివరించారు. ప్రపంచంలో పేదలపై అత్యధిక పన్నుల భారాన్ని వేస్తున్నది మోదీ సర్కార్ దీన్ని గ్రహించి కార్మికులు తిరగబడాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు , రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, సిఐటియు జిల్లా అధ్యక, కార్యదర్శులు రాపర్తి రాజు, సంచు విజేందర్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి తాండ్ర ఆనందం అన్నేబోయిన రాజు గంగరబోయిన మల్లేష్ రాజ్ రాగల్ల అంజయ్య మంద సంపత్ కుమార్ చింతల బాబు బొల్లం దయాసాగర్ కర్రీ శంకర్ నానగిరి సోమేశ్ బిక్షపతి కనకయ్య లక్ష్మి ముని అనిల్ శ్రీనివాస్ యాదగిరి సాదులు ఎల్ల స్వామి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

అనుభవశాలి దామోదరం సంజీవయ్య

దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య. దామోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు. దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 8,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరారు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో ఎస్.ఎస్.ఎల్.సీ జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యారు. తరువాత చిన్నయ్య ఆర్థిక సహాయముతో అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు. 1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత జీవనోపాధి కొరకు అనేక చిన్నా చితక ఉద్యోగాలు చేశారు. అప్పుడు రెండవ ప్రపంచ యుద్ధము వలన ఉద్యోగాలు దొరకడము చాలా కష్టముగా ఉంది. సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా పనిచేశాడు. 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా బళ్లారిలో పని చేశారు. ఈ గజెటెడ్ హోదా కల ఉద్యోగము డిసెంబరు 1945 లో రద్దయ్యేదాకా 11 నెలల పాటూ పని చేశారు. ఆ తరువాత కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు. సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు. లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు. లా చదివే రోజుల్లో సంజీవయ్య చంద్రగుప్త అనే నాటకములో పాత్ర ధరించాడు. శివాజీ అనే ఇంకొక నాటకాన్ని తామే రచించి రంగస్థలము మీద ప్రదర్శించారు. ఈయన గయోపాఖ్యానము గద్యముగా రచించారు. అయితే ఇందులో ఏ ఒక్కటి ప్రస్తుతము లభ్యము అవుటలేదు. లా పట్ట చేతపుచ్చుకొని సంజీవయ్య 1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహా లక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పనిచేశారు. సంజీవయ్యకు విద్యార్థిగా ఉన్న రోజుల్లో రాజకీయాలపై, స్వాతంత్ర్యోద్యమముపై ఏమాత్రము ఆసక్తి చూపలేదు. కానీ లా అప్రెంటిసు చేస్తున్న సమయములో వివిధ రాజకీయ నాయకుల పరిచయము, సాంగత్యము వలన రాజకీయాలలో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినది. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమలు లోకి రావడముతో అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది. అయితే ప్రొవిజనల్ పార్లమెంటులో, రాష్ట్రాల శాసనసభలలో రెండిట్లో సభ్యత్వము ఉన్న సభ్యులు ఏదో ఒక సభ్యత్వముని ఎన్నుకోవలసి వచ్చింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టుకొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీనామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ తరఫున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధానసభ ప్రమాణ స్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది. టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. సుజాత అను ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయీకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమత మయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామను కున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించ లేదు. ఎ.సి. సుబ్బారెడ్డి మరీ తలబిరుసు తనంతో కులం పేరు ఎత్తి సంజీవయ్యను ఎద్దేవ చేసారు. 1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరాబాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు. 1950 – 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 – 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 – 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా, 1955 మార్చి 28 – 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 – 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 – 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ – 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు.

## ఆదివాసీలపై జరుగుతున్న మారణకాండ వెంటనే ఆపాలి

**– సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు ధర్మల సురేష్ డిమాండ్**




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 13 : ప్రజా సంఘాల పిలుపుమేరకు జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనములు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కె.వి రమణ అధ్యక్షతన నిరసన సభ జరిగింది. కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలని దేశ ప్రజల ఆస్తులైన అడవులను కార్పొరేట్ సంస్థల కు అప్పగించే కేంద్ర విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సెక్రెటరీ సభ్యులు ధర్మల సురేష్ మాట్లాడుతూ, భారత ప్రజల సంపద అడవులను అడవిలోని ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం నక్సలైట్ల బూసి చూపి ఆదివాసీలపై సైన్యంతో దాడులు చేస్తున్నారని భారత ప్రజలపై భారత సైన్యం దాడులు సేపించే వైఖరిని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు. సిపిఐ నాయకులు కుంచే వసంతరావు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కారు రాఘవులు, ఇప్తు జిల్లా ఉపాధ్యక్షులు సరియమ్ రామ్మోహన్ పి వై ఎల్ జిల్లా నాయకులు నగరం బాబురావు మాట్లాడుతూ కేంద్రాల్లో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని కార్పొరేట్ సంస్థలు నడిపిస్తున్నాయని వారి అదుపు ఆజ్ఞలోని కేంద్రం నడుస్తుందని, విమర్శించారు. ప్రజానీకం పై విపరీతమైన భారాలు వేస్తూ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి వేస్తూ ప్రజలకు ఉన్న హక్కులను తొలగిస్తూ ఇప్పుడు అటవీ సంపదలను కార్పొరేట్ సంస్థలు కట్టబెట్టడానికి కగార్ పేరున దాడులు చేస్తూ వందలాది మందిని చంపేస్తున్నారని విమర్శించారు. చర్యకు వ్యతిరేకంగా ప్రజల ఉద్యమించాలని అన్నారు. ఇంకా ఈ సభలో సిపిఐ మండల కార్యదర్శి రమణ రాజు పి వై ఎల్ నాయకులు తగరం బాబురావు ఏ పోతిరెడ్డి పిడిఎస్యు నాయకులు బండే వినోద్ అరుణోదయ సాంస్కృతక సమైక్య నాయకులు నడపల మొక్క రెడ్డి సద్గురు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సేవలు ప్రశంసనీయం

**– లయన్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ డి. కోటేశ్వరరావు**





తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 13: కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రూరల్ క్లబ్బులకే ఆదర్శమని లయన్ డాక్టర్ డి. కోటేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధికారిక పర్యటనలో భాగంగా లయన్స్ క్లబ్ సేవా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి గారి సేవలు ప్రశంసనీయం అన్నారు. ఈ సమావేశంలో 2024 – 2025 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు సంబంధించి ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేయగా ఆయన పరిశీలించారు. సామాజిక సేవలో ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని దీనికి కావలసిన సహాయసహకారాలు అందించేందుకు తాను ముందు ఉంటానని డాక్టర్ డి. కోటేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తి కావస్తున్నా క్లబ్ సభ్యుల కృషి పట్టుదల ఏ మాత్రం తగ్గలేదని అన్నారు. క్లబ్ సభ్యుల సహకారం వారు చేసే సేవా కార్యక్రమాలు చాలా గొప్పవని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు లయన్స్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి గారిని శాలువా మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలకు గాను 2024 – 2025 కు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సురేష్ జాగ్నాని, క్యాబినెట్ సెక్రటరీ లయన్ సత్యనారాయణ,జియిటి కో ఆర్డినేటర్ లయన్ యాదయ్య, క్లబ్ మాజీ గవర్నర్లు జీ చెన్న కిషన్ రెడ్డి, రమేష్ బాబు, రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చేసే రైతు దీక్ష స్థల పరిశీలన చేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



తొలి అడుగు, కల్వకుర్తి, ఫిబ్రవరి 13 : కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తున్నటువంటి అన్యాయంపై ఈనెల18వ తారీకు జరుగు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతు దీక్ష కార్యక్రమం చేపట్టనున్నారు ఇట్టి కార్యక్రమానికి సంబంధించిన స్థల పరిశీలన స్థానిక టిఆర్ఎస్ నాయకులతో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరిశీలించారు రైతుధర్నాకు ఇట్టి స్థలం అనుకూలంగా ఉంటుందని అందరూ ఏకీభవించారు కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ రైతు దీక్ష కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి రైతు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రజలను రైతులను కోరుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మరియు స్థానిక నాయకులు టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉప్పల. వెంకటేష్ ఎన్.అనురాధ పత్యానాయక్ దశరథ్ నాయక్ గంప వెంకటేష్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మీ నరసింహ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు యంగలి రఘు బాలకృష్ణ లచ్చిరాం నాయక్, సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి, రమేష్ నాయక్, వడ్డే వెంకటేష్, వరికుప్పల గణేష్, సాయిలు, యాదయ్య, సతీష్, శివకుమార్, హేమ్లా నాయక్, గణేష్ నాయక్, శివ,సైదులు గౌడ్,ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను గెలిపించండి




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 13 : గురువారం జంగారెడ్డిగూడెం మండలం చక్ర దేవరపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి బలపరిచిన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారిని గెలిపించాలని చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు పారేపల్లి రామారావు, జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు చక్ర దేవరపల్లి గ్రామపంచాయతీ సర్పంచి సాయిల సత్యనారాయణ, సమక్షంలో చక్ర దేవరపల్లి గ్రామ సచివాలయం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు మరియు సచివాలయ సిబ్బందిని గ్రామంలో గల పట్టబద్రులని కలసి, పారాబత్తుల రాజశేఖర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి పవన్ ఉండవల్లి శీను వైట్ల ఆంజనేయులు సేపని లక్ష్మణ్ మకరక వారు పాల్గొన్నారు

## ఆరో రోజూ నష్టాల పరంపర

తొలి అడుగు, వరుసగా ఆరో సెషన్‌లోనూ భారత స్టాక్ మార్కెట్లలో నష్టాల పరంపర కొనసాగింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల భయాలు, ఎఫ్ఐఐలు తరలిపోవడం, భారత జిడిపి వృద్ధిపై అనుమానాలు ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేశాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం ఇంట్రాడేలో బిఎస్ఇ సెన్సెక్స్ ఏకంగా 905 పాయింట్లు పతనమై 76వేల దిగువకు పడిపోయి 75,388 కనిష్టాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత కొంత కొనుగోళ్లు పుంజుకున్నప్పటికీ.. తుదకు 122.52 పాయింట్ల నష్టంతో 76,171 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 26 పాయింట్లు కోల్పోయి 23,045కు చేరింది. ఫిబ్రవరి నాలుగో తేదీ నుంచి సెన్సెక్స్ 2,412.73 పాయింట్లు లేదా 3.07 శాతం, నిఫ్టీ 694 పాయింట్లు 2.92 శాతం చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స్-30లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, పవర్‌గ్రిడ్, రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, టైటాన్, ఇన్ఫోసిస్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు బజాజ్ ఫిన్ సర్వ్, టాటా స్టీల్, లార్సెన్ అండ్ టర్బో, అల్ట్రా టెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్ తదితర షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి. మంగళవారం నాటికి రూ. 4,486.41 కోట్ల విలువైన ఎఫ్ఐఐలు తరలిపోయాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు బలహీన పడి 86.88 వద్ద నమోదయ్యింది. ఏషియన్ మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సానుకూలంగా నమోదయ్యాయి.

## ధర్మపురి ఎమ్మెల్యే తనయుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

తొలిఅడుగు, ధర్మపురి, ఫిబ్రవరి 13 : ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమారుడు హరి హరేశ్వర కుమార్ పుట్టినరోజు సందర్భంగా, చామనపల్లి గ్రామ శ్రీశైల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం తరఫున వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి స్వామివారి పటాన్ని హరి హరేశ్వర కుమార్ కు అందజేసి శ్రీశైల శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వేల్పుల నాగరాజు, కొమ్మ లచ్చయ్య, వేల్పుల మలయ్య, ఆవుల కుమర్ పాల్గొన్నారు.



## మార్కెట్లోకి కొత్త రూ.50 నోట్లు..

తొలి అడుగు, : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిగ్ అప్డేట్ ఇచ్చింది. కరెన్సీ నోట్ల విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మార్కెట్లోకి కొత్త రూ. 50 నోటును తీసుకురానున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. అలాగే ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల విషయంలోనూ కీలక ప్రకటన చేసింది. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ శక్తి కాంత దాస్ స్థానంలో ఇటీవల ఆర్బీఐ గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ లోనే ఆయన గవర్నర్ బాధ్యతలను చేపట్టారు. ఈ క్రమంలో మహాత్మా గాంధీ సిరీస్ లో కొత్త రూ.50 నోటును మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ప్రకటించింది ఆర్బీఐ. ఇప్పుడున్న నోట్లపై మాజీ గవర్నర్ సంతకం ముద్రించి ఉంది. కొత్త నోట్లపై ప్రస్తుతం గవర్నర్ సంతకంతో వీటిని విడుదల చేసేందుకు సిద్ధమైంది. కొత్తగా ప్రింట్ చేయనున్న రూ. 50 నోటు మహాత్మా గాంధీ సిరీస్ లో భాగంగానే డిజైన్ ఉండనుంది అని ఆర్బీఐ తన ప్రకటనలో తెలిపింది. అదే విధంగా పాత నోట్ల విషయంలోనూ కీలక ప్రకటన చేసింది. కొత్త నోట్లు రానున్న వేళ పాత 50 రూపాయల నోటును వెనక్కి తీసుకుంటారా? అనే విషయంపైనా స్పష్టత ఇచ్చింది. పాత నోట్ల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని తెలిపింది. కొత్త నోట్లు విడుదల



చేసినప్పటకీ ప్రస్తుతం ఉన్న నోట్లు కూడా మార్కెట్లో చెలామణీలోనే ఉంటాయని ఆర్బీఐ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే పుకార్లకు చెక్ పెట్టేలా ఆర్బీఐ పూర్తి క్లారిటీ ఇచ్చింది. ఆర్బీఐ అందించిన సమాచారం ప్రకారం కొత్త యాభై రూపాయల నోటు మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ లోనే విడుదల చేయనున్నారు. దీనిని ఫ్లోర్ సెంట్ నీలం రంగులో డిజైన్ చేయనున్నట్టు తెలుస్తోంది. నోటు వెనుక భాగంలో రథంతోఉన్న హంపి చిత్రంతో దేశ సాంస్కఈతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఉంటుంది. ఈ నోటు పరిమాణం 66 మి.మీ %ఇ% 135 మి.మీ ఉండనుందట. మాజీ గవర్నర్ శక్తికాంతదాస్ స్థానంలో సంజయ్ మల్హోత్రాను 2022లో కేంద్ర ప్రభుత్వం ఆర్బీఐ గవర్నర్ గా నామినేట్ చేసింది. ఆయన గతంలో ఆర్థిక సేవల విభాగంలో కార్యదర్శిగా పనిచేశారు. 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్ కు చెందిన సంజయ్ మల్హోత్రా సీనియర్ అధికారిగా ఉన్నారు. కొంతకాలం పాటు ఇంధన మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శి బాధ్యతల్లో కూడా పనిచేశారు. ఆర్బీఐ గవర్నర్‌గా నియమితులైన తర్వాత తన మొదటి ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో.. 6.5 శాతం నుండి 6.25 శాతానికి 25 బేసిస్ పాయింట్ల రేటు తగ్గింపును మల్హోత్రా ప్రకటించారు. 12 పాలసీల తర్వాత ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ రెపో రేటును తగ్గించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

## అతి తక్కువ ధరకే బెస్ట్ 5జీ ఫోన్

తొలి అడుగు : ,మన దేశంలో సామ్‌సంగ్ ఫోన్లకు ఎంతో డిమాండ్ ఉంది. నమ్మకమైన బ్రాండ్ గా అందరి ఆదరణ పొందింది. ఈ కంపెనీ విడుదల చేసే ఫోన్ల కోసం ప్రజలు ఎదురు చూస్తుంటారు. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా పలు ఫీచర్లు, ఆకర్షణీయమైన లుక్, అందుబాటులో ధరలో సామ్‌సంగ్ మోడళ్లు కనువిందు చేస్తాయి.సామ్‌సంగ్ నుంచి అత్యంత తక్కువ ధరకు 5జీ ఫోన్ విడుదలైంది. కేవలం రూ.పది వేల లోపు ధరలోనే సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్06 5జీ ఫోన్ ఆవిష్కరించారు. ఈ ఫోన్ ప్రత్యేకతలు, ఇతర వివరాలను తెలుసుకుందాం. సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్06 ఫోన్ కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ ఫోన్ ను కేవలం రూ.9,999 ప్రారంభ ధరకు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనిలోని 6.7 అంగుళాల డిస్ ప్లేతో విజువల్స్ ఛ్చాలా స్పష్టంగా ఉంటాయి. ఇది 90 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేటుకు సపోర్టు చేస్తుంది. మీడియా టెక్ డైమెన్సిటీ 6300 ప్లస్ చిప్ సెట్ తో వన్ యూఐ సాఫ్ట్ వేర్ పై పనిచేస్తుంది. ఈ ఎంట్రీ లెవెల్ స్మార్ట్ ఫోన్ ను ఫ్లిప్ కార్ట్, సామ్సంగ్ అధికారిక వెబ్ సైట్, ఎంపిక చేసిన రిటైల్ భాగస్వామ్య దుకాణాల్లో కొనుగోలు చేయవచ్చు. విక్రయాలు మాత్రం ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మొదలవుతాయి. ఈ వెనిల్లా మోడల్ ఫోన్ రెండు రకాల వేరియంట్లలో లభిస్తుంది. 4 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్ కలిగిన మోడల్ రూ.9,999కు, అలాగే 6 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజీ కలిగిన మోడల్ రూ.10,999కి లభిస్తుంది. బహామా బ్లూ, లిట్ వైలెట్ అనే రెండు రకాల రంగుల్లో ఈ ఫోన్లు అందుబాటులో ఉన్నాయి. అలాగే కంపెనీ తక్షణ బ్యాంక్ క్యాష్ బ్యాక్ గా రూ.500 తగ్గింపును అందిస్తుంది. దీంతో బేస్ వేరియంట్ మోడల్ ను రూ.9,499కి సొంతం చేసుకోవచ్చు. కొత్త సామ్సంగ్ ఫోన్ వెనుక ప్యానెల్ ఆకర్షణీయమైన రంగుల్లో ఆకట్టుకుంటోంది. కెమెరా విషయానికి వస్తే వెనుక వైపు 50 ఎంపీ కెమెరా, 2 ఎంపీ డెప్త్ సెన్సార్, సెల్ఫీల కోసం 8 ఎంపీ కెమెరా ఏర్పాటు చేశారు. 25 డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ కు మద్దతు ఇచ్చే 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో చార్జింగ్ సమస్య ఉండదు. దీనిలోని రిపిల్ గ్లో ఫినిష్ కారణంగా ఫోన్ పై లైట్ పడినప్పుడు మెరుస్తుంది. సైడ్ మౌంటెడ్ ఫింగర్ సెన్సార్, కాల్స్ మాట్లాడేటప్పుడు బయటి శబ్దాలను నిరోధించే సామ్సంగ్ వాయిస్ ఫోకస్ ఫీచర్ అదనపు ప్రత్యేకతలు. అలాగే నాలుగు ఆండ్రాయిడ్ అప్ డేట్స్, నాలుగేళ్ల సెక్యూరిటీ అప్ డేట్స్ తో ఈ ఫోన్ ను విడుదల చేస్తున్నారు. సామ్‌సంగ్ విడుదల చేసిన ఈ కొత్త ఫోన్ పై మార్కెట్ లో భారీ అంచనాలే నెలకొన్నాయి. ముఖ్యంగా రూ.పదివేల లోపు ధరలోనే తీసుకువచ్చిన ఈ 5జీ ఫోటన్ కు మార్కెట్ లో మంచి ఆదరణ లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. నమ్మకమైన బ్రాండ్ కావడం, తక్కువ ధర కారణంగా విక్రయాలు జోరుగా జరుగుతాయని వార్తలు వినిపిస్తున్నాయి.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## 'తండేల్' బౌండరీ దాటలేకపోయిందా?



తొలిఅడుగు, సినిమా బాహుబలి పాన్ జాతీయ స్థాయిలో సంచలనం రేపాక.. 'పాన్ ఇండియా' సినిమాల ఒరవడి బాగా పెరిగింది. ఐతే పాన్ ఇండియా పేరుతో బోలెడన్ని సినిమాలు వస్తున్నాయి కానీ.. వాటిలో నిజంగా దేశవ్యాప్తంగా ప్రభావం చూపుతున్నవి ఎన్ని అంటే వేళ్ల మీదే లెక్కపెట్టాలి. భారీ చిత్రాలను పక్కన పెడితే.. మిడ్ రేంజ్ మూవీస్‌లో కాంతార, కార్తికేయ-2, హనుమాన్ లాంటి కొన్ని చిత్రాలు మాత్రమే పాన్ ఇండియా స్థాయిలో ప్రభావం చూపాయి. విజయం సాధించాయి. తెలుగు నుంచి పాన్ ఇండియా చిత్రాలుగా ప్రచారంలోకి వచ్చి.. చివరికి తెలుగు రాష్ట్రాల అవతల ఏమాత్రం ప్రభావం చూపలేకపోయిన సినిమాల జాబితా పెద్దదే. అందులోకి తాజాగా 'తండేల్' కూడా వచ్చి చేరింది. దీన్ని కూడా పాన్ ఇండియా చిత్రంగానే మొదలుపెట్టారు. అలాగే ప్రమోట్ చేశారు. రిలీజ్ ముంగిట కూడా ముంబయి, చెన్నై సిటీల్లో ప్రమోషనల్ ఈవెంట్లు కూడా చేశారు. కానీ ప్రభావం మాత్రం ఏమీ కనిపించడం లేదు. 'తండేల్' తెలుగు రాష్ట్రాల్లో మంచి ఓపెనింగ్స్ తెచ్చుకుంది. వీకెండ్ తర్వాత కూడా బలంగా నిలబడుతోంది. కానీ తెలుగు రాష్ట్రాల అవతల మాత్రం 'తండేల్' ప్రేక్షకుల దృష్టిని పెద్దగా ఆకర్షించలేకపోతోంది. తెలుగు సినిమాలకు మంచి ఓపెనింగ్స్ వచ్చే కర్ణాటకలో సినిమా పర్వాలేదనిపిస్తోంది.

# నాని.. డ్రీమ్ కాంబినేషన్ రెడీ?



తొలిఅడుగు, సినిమా టాలీవుడ్లో క్వాలిటీ సినిమాలు చేస్తూనే మంచి స్పీడ్ కూడా చూపించే హీరోల్లో నేచురల్ స్టార్ నాని పేరు ముందు వరుసలో ఉంటుంది. ఒకప్పుడు కేవలం క్లాస్ టచ్ ఉన్న సినిమాలే చేసిన నాని.. ఆ తర్వాత మాస్ సినిమాలు కూడా చేసి ఆ వర్గంలోనూ ఆదరణ సంపాదించుకున్నాడు. సినిమా సినిమాకూ తన మార్కెట్ కూడా విస్తరిస్తోంది. దసరా, హాయ్ నాన్న, 'సరిపోదా శనివారం' చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన నాని.. ప్రస్తుతం 'హిట్-3' లాంటి క్రేజీ మూవీలో నాని నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. త్వరలోనే అతను 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో 'ప్యారడజ్' మూవీని మొదలుపెట్టబోతున్నాడు. ఐతే ఓవైపు సినిమాలు చేస్తూనే.. మధ్య మధ్యలో కొత్త కథలు విని ఫ్యూచర్ ప్రాజెక్టులను కూడా లైన్లో పెడుతుంటాడు నాని. ఈ క్రమంలోనే అతను ఒక డ్రీమ్ కాంబినేషన్లో సినిమాకు రెడీ అయినట్లు వార్తలు వస్తున్నాయి. తెలుగులో అరుదైన దర్శకుల్లో ఒకడిగా పేరున్న శేఖర్ కమ్ములతో నాని జట్టు కట్టబోతున్నాడన్నది తాజా సమాచారం. నాని ఒకప్పటి ఫిల్మోగ్రఫీని పరిశీలిస్తే.. శేఖర్ కమ్ముల అతడికి బాగా సూటయ్యే దర్శకుడని చెప్పొచ్చు. వీరి కలయికలో సినిమా వస్తే బాగుంటుందని ఇరువురి అభిమానులూ కోరుకున్న వారే. కానీ ఎందుకో అది సాధ్యపడలేదు. ఎట్టకేలకు ఈ కాంబోలో సినిమాకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నానిలా కమ్ముల స్పీడుగా సినిమాలు చేసే రకం కాదు. సినిమాకు సినిమాకు మధ్య చాలా గ్యాప్ ఉంటుంది.

# ఆ రెస్పాన్స్ ఊహించలేదు"



తొలిఅడుగు, సినిమా: నందమూరి బాలకృష్ణ కొత్త సినిమా 'డాకు మహారాజ్' విడుదలకు ముందు అందులోంచి రిలీజ్ చేసిన 'దబిడి దిబిడి' పాట విషయంలో సోషల్ మీడియా వేదికగా ఎంత ట్రోలింగ్ జరిగిందో తెలిసిందే. ఆ పాటలో నర్తించిన ఊర్వశి రౌటెలా జఘన భాగంలో కొడుతూ బాలయ్య వేసిన స్టెప్స్ చాలామందికి అభ్యంతరకరంగా అనిపించాయి. ఆ పాట రిలీజ్ చేయడం ఆలస్యం.. సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. బాలయ్యతో పాటు డ్యాన్స్ మాస్టర్ శేఖర్ మాస్టర్‌ను చాలామంది ట్రోల్ చేశారు. ఈ ట్రోల్ మెసేజ్‌లన స్వయంగా ఊర్వశి రౌటెలానే సోషల్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడం చర్చనీయాంశం అయింది. అది ట్రోలింగ్ అని తెలియక ఆమె షేర్ చేసినట్లుగా టీం తర్వాత ఏదో కవర్ చేసింది. ఆ విషయం పక్కన పెడితే.. ఇప్పుడు ఊర్వశి నేరుగా ఆ ట్రోలింగ్ గురించి స్పందించింది. 'దబిడి దిబిడి' పాట చిత్రీకరిస్తున్నపుడు కానీ, రిహార్సల్స్ చేస్తున్నపుడు కూడా ఆ స్టెప్స్‌లో తమకు అసభ్యకరంగా ఏమీ అనిపించలేదని ఊర్వశి తెలిపింది. సోషల్ మీడియాలో ఈ పాటపై ట్రోల్స్ రావడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేసింది. "ఈ పాట కోసం ముందే రిహార్సల్స్ చేశాం. అది ప్రశాంతంగా సాగింది. అన్ని పాటలకు కొరియోగ్రఫీ ఎలా ఉంటుందో దానికీ అలాగే చేశాం. శేఖర్ మాస్టర్‌తో అంతకుముందే మూడు పాటలకు పని చేశాను. ఆయన స్టెప్స్ గురించి చెప్పినపుడు నాకు ఏమాత్రం ఇబ్బందికరంగా అనిపించలేదు.

## చరణ్ అభిమానుల్లో టైటిల్ టెన్షన్

తొలిఅడుగు, సినిమా: పెద్ద హీరోల సినిమాలకు ఏ టైటిల్ పెట్టినా చెల్లుతుందనుకోవడం తప్పు. ఎంపికలో ఏ మాత్రం పొరపాటు చేసినా దాని ప్రభావం నేరుగా ఓపెనింగ్స్ మీద పడుతుంది. ఇటీవలే 'గేమ్ ఛేంజర్' పేరు మాస్ కి చేరలేక అప్పటికే తక్కువగా ఉన్న బజ్ ని మరింత కిందకు తీసుకెళ్లింది. ప్యాన్ ఇండియా కోసం ఇలా పెడుతున్నామని దర్శక నిర్మాతలు సమర్ధించుకోవచ్చు కానీ అన్ని వర్గాలకు అది కనెక్ట్ అయ్యేలా ఉందో లేదో చెక్ చేసుకోవడం అవసరం. రామ్ చరణ్ దర్శకుడు బుచ్చిబాబు కలయికలో తెరకెక్కుతున్న భారీ చిత్రానికి 'పవర్ క్రికెట్' పేరుని పరిశీలిస్తున్నట్టు వస్తున్న వార్త ఫ్యాన్స్ ని ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎందుకంటే ఈ టైటిల్ వినగానే ఏదో టీవీ రియాలిటీ షోలా అనిపిస్తోంది కానీ రామ్ చరణ్ లాంటి స్టార్ హీరో మూవీలా కాదనేది వాళ్ళ అభిప్రాయం. దీని కన్నా ఎప్పుడో ప్రచారంలోకి వచ్చిన 'పెద్ది'నే బెస్ట్ అంటున్నారు. అయితే అన్ని భాషల్లో ఒకే టైటిల్ ఉండేలా చూసుకోవడం పెద్ద సవాల్ గా మారింది. పెద్ది అంటే తెలుగు వాళ్లకు అర్థమవుతుంది కానీ నార్త్ ఆడియన్స్ కన్ఫ్యూజ్ అవుతారు. అలాని పవర్ క్రికెట్ అని పెట్టినంత మాత్రాన పాజిటివ్ వైబ్స్ వచ్చేయవు. ప్రస్తుతానికి ఇదంతా చర్చల దశలో ఉంది కాబట్టి టెన్షన్ ఏం లేదు కానీ మార్చిలో వచ్చే చరణ్ పుట్టినరోజు లోపు డిసైడ్ చేయాలి. క్రీడల బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ విలేజ్ డ్రామాలో కుస్తీ, క్రికెట్ రెండు అంశాలు హైలైట్ అవుతాయట.



## ఆస్ట్రేలియా కెప్టెన్ గా స్మిత్..



**తొలిఅడుగు,:** 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 19న ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఆయా జట్లు తమ స్క్వాడ్ ను సిద్ధం చేస్తున్నాయి. తాజాగా ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఆస్ట్రేలియా జట్టుకు స్టీవ్ స్మిత్ నాయకత్వం వహిస్తుండగా, ఆ జట్టు ముగ్గురు స్టార్ పేసర్లు లేకుండా టోర్నమెంట్ ఆడనుంది. కంగారూ జట్టులోని ముగ్గురు స్టార్ ఫాస్ట్ బౌలర్లు, పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్ మరియు జోష్ హాజిల్‌వుడ్ జట్టులో లేరు. ఇది నిజంగా ఆస్ట్రేలియాకు పెద్ద ఎదురుదెబ్బ అనే చెప్పాలి. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఛాంపియన్స్ ట్రోఫీ నుండి తన పేరును ఉపసంహరించుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల స్టార్క్ టోర్నమెంట్ నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. అతనితో పాటు పాట్ కమ్మిన్స్ మరియు జోష్ హాజిల్‌వుడ్ కూడా టోర్నీకి దూరమయ్యారు. గాయం కారణంగా కమిన్స్ మరియు హాజిల్‌వుడ్ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. గత వారం గాలెలో శ్రీలంకతో జరిగిన చివరి టెస్ట్ మ్యాచ్‌లో స్టార్క్ కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. స్టార్క్ ఎడమ చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. కాగా స్టార్క్, కమ్మిన్స్ మరియు హాజిల్‌వుడ్ లేకపోవడంతో ఫాస్ట్ బౌలర్లు స్పెన్సర్ జాన్సన్, నాథన్ ఎల్లిస్, సీన్ అబాట్ మరియు బెన్ ద్వార్షిస్‌లకు అవకాశం ఇచ్చారు.

# మూడు వన్డేలో భారత్ ఘనవిజయం.. సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా



**తొలిఅడుగు,** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ చివరి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన ఇంగ్లీష్ కెప్టెన్ జోస్ బట్లర్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. మొదటగా బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం లక్ష్య ఛేధనకు బరిలోకి దిగిన టీమిండియా 34.2 ఓవర్లలో 214కు కుప్పకూలి 142 పరుగుల తేడాతో ఓడిపోయింది. మూడు వన్డేల సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో భారత్ 142 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను (%×అంఋ జం జుఅన్త్రశ్రీఖఅం%) ఓడించింది. ఇంగ్లండ్ టాస్ గెలిచి భారత్‌ను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అనంతరం భారత్ 50 ఓవర్లలో 356 పరుగులకు కుప్పకూలింది. ఇందులో శుభమన్ గిల్ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. కాగా విరాట్, అయ్యర్ బ్యాట్‌తో అర్ధ సెంచరీలు సాధించారు. ఈ పరుగులను ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ జట్టు 214 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ తరఫున టామ్ బాంటన్ అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడాడు. చాలా కాలం తర్వాత ఇంగ్లండ్ జట్టులోకి తిరిగి వచ్చిన బాంటన్ 38 పరుగులు చేశాడు. బెన్ డకెట్ 34 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆరంభంలో తొలి 6 ఓవర్లలో ఇంగ్లండ్ 60 పరుగులు చేసింది. ఆ తర్వాత అర్ష్‌దీప్ వేసిన బంతికి భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించిన బెన్ డకెట్ రోహిత్ శర్మ చేతికి చిక్కాడు. దీని తర్వాత అర్ష్‌దీప్ ఫిల్ సాల్ట్‌ని తన తదుపరి బాధితుడిగా చేశాడు. సాల్ట్ 23 పరుగులు మాత్రమే చేయగలిగాడు. జో రూట్ 23 పరుగులు చేయగా, హ్యారీ బ్రూక్ 19 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరుకున్నారు. భారత్ తరఫున అర్ష్‌దీప్, హార్దిక్, అక్షర్, హర్షిత్ రాణా అత్యధిక వికెట్లు తీశారు. ఈ బౌలర్లిద్దరూ చెరో 2 వికెట్లు తీశారు. కాగా సుందర్, కుల్దీప్ యాదవ్ చెరో విజయం సాధించారు. ఈ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. అయితే టీమిండియా తాజాగా ఈ టోర్నీకి సంబంధించి జట్టును ప్రకటించిన

## చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్..



**తొలిఅడుగు, :** భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ అద్భుత సెంచరీ సాధించాడు. ఈ సమయంలో గిల్ భారీ రికార్డు సృష్టించాడు. భారత స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ వన్డేల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. నరేంద్ర మోదీ స్టేడియంలో ఇంగ్లండ్‌తో భారత్ తరఫున 50వ వన్డే ఆడుతున్నాడు. దక్షిణాఫ్రికా మాజీ బ్యాట్స్‌మెన్ హషీమ్ ఆమ్లా రికార్డును బద్దలు కొట్టాడు. ఆమ్లా తన 53వ ఇన్నింగ్స్‌లో వన్డేల్లో 2500 పరుగుల మార్క్‌ను అధిగమించాడు. వన్డేల్లో 2500 పరుగులు పూర్తి చేసేందుకు గిల్ మూడో మ్యాచ్‌లో 25 పరుగులు చేయాల్సి ఉంది. భారత ఇన్నింగ్స్ 10వ ఓవర్ ఐదో బంతికి ఫోర్ కొట్టి ఈ రికార్డును కూడా పూర్తి చేశాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న సిరీస్‌లో గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫిబ్రవరి 6న నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో గిల్ 96 బంతుల్లో 87 పరుగులు చేశాడు. ఆదివారం (ఫిబ్రవరి 9) కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో 25 ఏళ్ల కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 51 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో అతను అద్భుత సెంచరీ చేశాడు. మూడో మ్యాచ్‌లో 102 బంతుల్లో 112 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో అతను 14 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. అంతకుముందు టీమ్ ఇండియా 50 ఓవర్లలో 356 పరుగులు చేసింది. గిల్‌తో పాటు కోహ్లీ (52), అయ్యర్ (78) కూడా ధీటుగా బ్యాటింగ్ చేశారు. ఇంగ్లండ్ తరఫున ఆదిల్ రషీద్ 64 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ ఇవే.. మొదటి స్థానానికి చేరువగా టీమిండియా ఓపెనర్!

**తొలిఅడుగు,:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అయ్యర్ కేవలం 30 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. నాగ్‌పూర్‌లో భారత ఓపెనర్ల పేలవ ప్రదర్శన తర్వాత భారత్ విజయం సాధించడంలో అయ్యర్ ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బుధవారం బ్యాట్స్‌మెన్‌ల కొత్త వన్డే ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది, ఇక్కడ శు భమాన్ గిల్ భారీగా లాభపడ్డాడు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన గిల్.. ఇప్పుడు రెండో స్థానానికి చేరుకున్నాడు. వెటరన్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు కోల్పోయాడు. టాప్-10లో భారత్‌కు చెందిన నలుగురు బ్యాట్స్‌మెన్‌లకు చోటు దక్కడమే ఇక్కడ పెద్ద విషయం. గిల్ ఒక స్థానం ఎగబాకి భారత కెప్టెన్ రోహిత్ శర్మను అధిగమించాడు. ఇప్పుడు గిల్ పేరు మీద 781 పాయింట్లు ఉన్నాయి. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ర్యాంకింగ్స్ పడిపోయిన వారిలో ఉన్నారు. రోహిత్ ఒక స్థానం దిగజారి మూడో స్థానానికి రాగా, విరాట్ రెండు స్థానాలు దిగజారి ఆరో స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన 3 మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి వన్డేలో అర్ధశతకం సాధించిన శ్రేయాస్ అయ్యర్ టాప్-10 బ్యాట్స్‌మెన్ జాబితాలో చోటు దక్కించుకున్న కొత్త భారత ఆటగాడు. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అయ్యర్ కేవలం 30 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. నాగ్‌పూర్‌లో భారత ఓపెనర్ల పేలవ ప్రదర్శన తర్వాత భారత్ విజయం సాధించడంలో అయ్యర్ ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించింది. మొదటి మ్యాచ్‌లో గాయపడిన విరాట్ స్థానంలో ఆడిన ఈ సిరీస్‌కు ముందు అయ్యర్ జట్టు ప్రణాళికలో భాగం కాలేదు. అయితే, ఇప్పుడు అతని ప్రదర్శన ఆధారంగా అతను ఛాంపియన్స్ ట్రోఫీకి నాలుగో స్థానంలో దాదాపుగా తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు.

